PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 73 | 25 గురువారం, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## అవనిగడ్డలో లోకేశ్ పర్యటన

- ఘనంగా స్వాగతించిన స్థానిక నేతలు
- మోపిదేవిలో ప్రత్యేక పూజలు
- కొక్కిలిగడ్డ జడ్పీ పాఠశాల నేతన భవనానికి ప్రారంభం



02

## రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు

8 మంది నిందితుల అరెస్ట్ - రూ.3,00,000/-
నగదు, నాలుగు వాహనాల స్వాధీనం.
కర్ణాటక, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు
చెందిన నిందితుల ముఠాగా గుర్తింపు.
ప్రత్యేక పోలీసు బృందం సమన్వయంతో దర్యాప్తు నేరాలకు
పాల్పడే ముఠా అరెస్టు.

02





## 3 కోట్ల వ్యయంతో నిర్మించిన
# విద్యాసంస్థ ప్రారంభోత్సవం

-ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి,
- రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి.
-చిన్నగొట్టిగల్లు మండలంలో విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది జిల్లా ఇంచార్జి మంత్రి, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్.
-చిన్నగొట్టిగల్లు మండలంలో సిద్ధరామిరెడ్డి కుటుంబం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయం : మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరూ వెనుకబడిన వర్గాలకు చేయూతనిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ప్రభుత్వానికి జూనియర్ కళాశాల: చిత్తూరు ఎం.పి. దగ్గుమల్ల ప్రసాద్ రావు
దాతృత్వ కుటుంబ సేవలు ఆదర్శప్రాయం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**ప్రజా సీమ - చిన్నగొట్టిగల్లు.**



చిన్నగొట్టిగల్లు మండలంలో విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన వి.సిద్ధ రామి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి లతో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారభించారు.

మిగతా 7లో...

# ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ ఉంటే చాలుగా

2002 డేటా ఎందుకు?
సామాన్యుడిని వేధిస్తున్న ప్రశ్నలివే!
2002 నాటి డేటా సామాన్యుడి దగ్గర ఎక్కడ ఉంటుంది?
ఆధార్ లింక్ చేస్తే 'ఫేక్ ఓట్లు' దొరకవా..?
ప్రజల సూటి ప్రశ్న?
బెంగాల్, చెన్నై భయాలు.. ఏపీలోనూ అదే రిపీట్ అవుతుందా..?

**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ ప్రజల్లో తీవ్ర గందరగోళానికి ఆందోళనకు దారితీస్తోంది.




## ఆడుదాం ఆంధ్రాలో వందకోట్ల దుర్వినియోగం

విచారణలో అన్ని విషయాలు బయటపెడతాం
రెండేళ్లలో క్రీడల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాం
గామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ప్రోత్సాహం
మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి.

02





## ఏపీలో సువర్ణ అధ్యాయం
# మొదలైంది



రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది
జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయి
భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుంది
శరవేగంగా సీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం
గొడ్డలి పార్టీ కుల రాజకీయాలతో అప్రమత్తంగా ఉండాలి
జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు



**కర్నూలు,జూన్24ప్రజా సీమ**

ఏపీలో సువర్ణ అధ్యాయం మొదలైందని.. రాయలసీమ రతనాలసీమగా మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

మిగతా 2లో...

మొదటిపేజీ తరువాయి

# ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ ఉంటే చాలుగా..

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'సార్' స్మార్ట్ అడ్రస్ రీసొల్యూషన్ /స్పెషల్ ఇంటెన్సీవ్ రివిషన్ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో కొత్త వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. మొన్న పశ్చిమ బెంగాల్, చెన్నైలలో లక్షలాది ఓట్లను ఇదే పద్ధతిలో తొలగించారనే వార్తల నేపథ్యంలో..ఇప్పుడు ఏపీ ప్రజల్లోనూ తమ ఓటు హక్కు పై తీవ్ర అనుమానాలు మొదలయ్యాయి.

### 2002 నాటి డేటా సామాన్యుడి దగ్గర ఎక్కడ ఉంటుంది..?

ఎన్నికల అధికారులు ఇళ్ల వద్దకు వచ్చి 2002 నాటి పాత ఫ్యామిలీ డేటా, అప్పట్లో ఎక్కడ నివసించారు, ఎక్కడ ఓటు వేశారు వంటి వివరాలు అడుగుతుండటం పై సామాన్య ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "రెండు దశాబ్దాల క్రితం నాటి రికార్డులు, పాత కాగితాలు రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య ప్రజల దగ్గర ఎక్కడ ఉంటాయి..? ఆ డేటా ఏదో ప్రభుత్వ రికార్డుల్లోనో లేదా రాజకీయ నాయకుల దగ్గరో ఉంటుంది కానీ మాకెలా దొరుకుతుంది..? పాత ఆధారాలు లేవనే సాకుతో మా ఓటు హక్కును తొలగిస్తారా..?" అని ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు.

### ఆధార్ లింక్ చేస్తే 'ఫేక్ ఓట్లు' దొరకవా..? ప్రజల సూటి ప్రశ్న!

దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ ఒకే ఒక్క ఆధార్ కార్డు, యూనిక్ ఐడీ ఉంది. బయోమెట్రిక్ ఆధారంగా పని చేసే ఆధార్‌ను ఓటర్ కార్డుతో ఎందుకు పూర్తిగా లింక్ చేయడం లేదనేది ఇప్పుడు సర్వత్రా వినిపిస్తున్న ప్రశ్న.ప్రజల అభిప్రాయం ఓటర్ కార్డుకు ఆధార్ నంబర్‌ను అనుసంధానం లింక్ చేస్తే..ఒక వ్యక్తికి దేశంలో ఎక్కడైనా ఒకే ఓటు ఉంటుంది. ఒకవేళ రెండో చోట ఓటు ఉంటే ఆధార్ డేటాబేస్ ద్వారా అది వెంటనే దొరికిపోతుంది. ఆధార్ సపోర్ట్ లేని తప్పుడు ఫేక్ ఓట్లన్నీ ఆటోమేటిక్‌గా డిలీట్ అయిపోతాయి.ఎన్నికల సంఘం ఎందుకు వెనకాడుతోంది..? సుప్రీంకోర్టు గోప్యత హక్కు ప్రైవసీ రైట్స్ తీర్పుల ప్రకారం ఓటర్ కార్డుకు ఆధార్ లింకింగ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటి వరకు 'స్వచ్ఛందం' వాలంటరీ చేసింది కానీ 'తప్పనిసరి' మాండేటరీ చేయలేదు. దీని వల్ల వంద శాతం ఆధార్ లింకింగ్ సాధ్యం కావడం లేదు. చట్టపరమైన కొన్ని ఇబ్బందుల వల్లే ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకోలేకపోతోందని నిపుణులు అంటున్నారు.

### బెంగాల్, చెన్నై భయాలు.. ఏపీలోనూ అదే రిపీట్ అవుతుందా..?

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో దాదాపు 83 లక్షలు, చెన్నై పరిధిలోనే 14 లక్షలు పైచిలుకు ఓట్లను డూప్లికేట్, అడ్రస్ మారిన ఓట్లుగా గుర్తించి తొలగించారు. ఇప్పుడు ఏపీలో కూడా అదే వ్యూహంతో ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయడానికి దొంగ ఓట్ల ఏరివేత పేరుతో నిజమైన ఓటర్ల హక్కులను కాలరాస్తారేమోనని ప్రజలు అనుమానిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కేవలం పాత రికార్డుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకుండా..సాంకేతికతను వాడుకుని సులభమైన పద్ధతిలో ఓటర్ల గుర్తింపు జరపాలని జనం కోరుతున్నారు. ఆధార్ లాంటి బలమైన గుర్తింపు పత్రం అందుబాటులో ఉన్నప్పుడు, 20 ఏళ్ల నాటి డేటా అడగడం ఎంత వరకు సమంజసమని సామాన్యుడు ప్రశ్నిస్తున్నాడు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి ప్రజల్లో ఉన్న ఈ అయోమయానికి తెరదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

మొదటిపేజీ తరువాయి

# ఏపీలో సువర్ణ అధ్యాయం మొదలైంది

గతంలో జొన్నగిరిని స్వర్ణగిరిగా పిలిచేవారని.. మన దగ్గర కూడా బంగారం ఉత్పత్తి కాబోతోందని తెలిపారు. భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుందని వెల్లడించారు. ఒకప్పుడు కెజిఎఫ్... ఇప్పుడు జెజిఎఫ్ అని ముఖ్యమంత్రి అన్నారు. చమురు తర్వాత దేశంలో ఎక్కువ దిగుమతి అయ్యేది బంగారమే అని తెలిపారు. రాయలసీమలో సిరులు పండించేందుకు శరవేగంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ప్రస్తుతం 400 కిలోల సామర్థ్యంతో బంగారం ఉత్పత్తి అవుతుందని, భవిష్యత్‌లో 1000 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. రెండో యూనిట్‌తో కలిపి 50 టన్నుల బంగారం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇప్పటికే 800 మందికి ఉద్యోగాలు లభించాయని.. త్వరలో మరో 1500 మందికి ఉపాధి లభించనుందన్నారు. భవిష్యత్‌లో 5 వేల మందికి స్వర్ణగిరి గోల్డ్ మైన్స్‌లో ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని అన్నారు.రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం అని అన్నారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైంది. భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుంది. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి. త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తాం. భవిష్యత్తులో 5వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుంది. జొన్నగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుంది. ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజిన్‌గా మారుతుంది. ఇక్కడ నగల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారింది. రాయలసీమకు ఇన్ని పరిశ్రమలు వస్తాయని అనుకున్నారా?దేశంలోనే అతిపెద్ద డ్రోన్ సిటీ కర్నూలులో వస్తోంది. వీలైనంత త్వరగా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తాం. 2028 నాటికి రాయలసీమలో స్టీల్ ప్లాంట్ ప్రారంభిస్తాం అన్నారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. వేంకటేశ్వరస్వామికి అపచారం జరిగితే శిక్షించాలా..లేదా? స్వామివారి ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారు. ఇప్పుడు దేవుడి దగ్గరకు వెళ్లి దండాలు పెడుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

# అవనిగడ్డలో లోకేశ్ పర్యటన

మచిలీపట్టణం,జూన్24ప్రజా సీమ

అవనిగడ్డ నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. కొక్కిలిగడ్డ నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి.. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకునే ముందు గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. 'బాగున్నారా' అంటూ కరచాలనం చేశారు. 'లోకేశ్ అన్నా' అంటూ ప్రేమతో మంత్రిని స్థానిక ప్రజానీకం పలకరించింది.అనంతరం, వేద ఆశీర్వచనాలతో లోకేశ్‌కు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి.. స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ఫొటో, లడ్డూ ప్రసాదాన్ని అందించి లోకేశ్‌ను అధికారులు సత్కరించారు. లోకేశ్ వెంట ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత దర్శించుకున్నారు. అనంతరం మోపిదేవిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. పెదప్రోలులో మంత్రికి మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మోపిదేవి మండలంలో ఆధునీకరించిన కొక్కిలిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో గ్రామస్తులకు మంత్రి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ అశోక్ బాబు పాల్గొన్నారు. లోకేశ్ పర్యటన సందర్భంగా పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ప్రతిఒక్కరికీ అభివాదం చేస్తూ మంత్రి ముందుకు సాగారు.

# రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు

మొదటిపేజీ తరువాయి

ప్రజా సీమ ప్రతినిధి - తిరుపతి

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పరిధిలోని శ్రీకాళహస్తి - తిరుపతి జాతీయ రహదారి ఎన్ హెచ్ - 71లో అంజిమేడు బస్ స్టాప్ సమీపంలోని దీప్ పంజాబీ దాబా వద్ద 15-06-2026న జరిగిన రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును తిరుపతి జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నగదు మరియు నేరానికి వినియోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ పరిపాలన ఆర్ల.శ్రీనివాసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టు, స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాల వివరాలను మీడియాకు వివరించారు. ఫిర్యాదు దారు రవీంద్రరెడ్డి అలియాస్ వేణు తన వద్ద ఉన్న రూ.15 లక్షల నగదుతో ప్రయాణిస్తుండగా..నిందితులు ముందస్తు పథకం ప్రకారం అతనిని అడ్డగించి కత్తితో బెదిరించి నగదును అపహరించారు. అనంతరం ఫిర్యాదుదారుతో పాటు ఉన్న బాబురెడ్డిని ఇన్నోవా వాహనం నుండి బలవంతంగా దింపివేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన ఏర్పేడు పోలీసులు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్. ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. అదనపు ఎస్పీ పరిపాలన ఆర్ల.శ్రీనివాసులు గారి పర్యవేక్షణలో రేణిగుంట ఎస్‌డీపీవో వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటైంది. దర్యాప్తులో భాగంగా 23-06-2026 సాయంత్రం ఏర్పేడు మండలం నీలాద్రి అపార్ట్‌మెంట్స్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో కేసులోని ఎ-2 నుండి ఏ-9 వరకు ఉన్న ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో వారు నేరానికి పాల్పడినట్లు అంగీకరించారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి దోచుకున్న నగదులో భాగంగా సుమారు రూ.3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నేరానికి వినియోగించిన ఒక ఇన్నోవా వాహనం, రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లు, ఒక స్విఫ్ట్ కారు సహా మొత్తం నాలుగు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రధాన నిందితురాలు ఎ-1 లక్ష్మీకాంతమ్మ ప్రస్తుతం పరారీలో ఉండగా.. ఆమెను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తులో నిందితులు కర్ణాటక రాష్ట్రంతో పాటు చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. వీరిలో కొందరి పై గతంలో మోసం, దోపిడీ, దొంగతనం తదితర కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

### అరెస్టు అయిన నిందితుల వివరాలు

1.బాలసాల దామోదరం 54, నల్లంగాడు గ్రామం, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా, 2.పాసల వెంకటరమణ 49, శ్రీనివాస మంగాపురం, తిరుపతి. 3.మునియప్ప వేంకటాచలపతి 54, కోలార్ జిల్లా, కర్ణాటక, 4.నారాయణస్వామి 52, కోలార్ జిల్లా, కర్ణాటక, 5.సయ్యద్ రోషన్ 36, మొగిలి, వెంకటగిరి గ్రామం, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా. 6.ఏ.అంజి మిద్దింటి అంజి 25, గంగాపురం గ్రామం, గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.7.మద్దిపట్ల గుణశేఖర్ 58, జీవకోన మెయిన్ రోడ్, తిరుపతి. 8.నసిన శ్రీనివాసులు 46, పునుగుంటపాలెం గ్రామం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా. ఈ కేసును ఛేదించడంలో ఏర్పేడు సీఐ బి.శ్రీకాంత్ రెడ్డి, ఎస్‌ఐలు ఎన్.శ్రీకాంత్ రెడ్డి, కె.రవిప్రకాష్ మరియు పోలీసు సిబ్బంది విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్. మాట్లాడుతూ..ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

### ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

ఇటీవలి కాలంలో అధిక మొత్తంలో నగదు రవాణా చేసే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు ముందస్తుగా సమాచారాన్ని సేకరించి దోపిడీలు, మోసాలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరు నేరగాళ్లు తాబేలు కనిపించడం, మూడు తలల పాము దర్శనం, ప్రత్యేక పూజలు చేస్తే అదృష్టం కలుగుతుందని భారీ లాభాలు వస్తాయని దాచిన నిధులు లభిస్తాయని వంటి మూఢ నమ్మకాలను ఆసరాగా చేసుకుని ప్రజలను నమ్మించి డబ్బులు కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరు విలువైన వస్తువులు, బంగారం, పురాతన నాణేలు, అరుదైన వస్తువుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వ్యక్తుల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలి. పెద్ద మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను తీసుకెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. నగదు రవాణా, ప్రయాణ వివరాలు లేదా విలువైన వస్తువులకు సంబంధించిన సమాచారాన్ని అనవసరంగా ఇతరులతో పంచుకోవద్దు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా మోసపూరిత ప్రలోభాలు ఎదురైన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ - 112, సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930, మహిళల సహాయం కోసం 181 నంబర్లను సంప్రదించాలని తిరుపతి జిల్లా పోలీసులు సూచించారు...

# దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

పేదలకు సంపూర్ణ భూ హక్కులు కల్పించడమే లక్ష్యం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

తిరుపతి అభివృద్ధిని అడ్డుకునే దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్.

ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి నగరం మరియు పరిసర ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా ఛైర్మన్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి భూ సమస్యలపై నిర్వహించిన సమీక్ష అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ఆదేశించారన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరిష్కార మార్గాలను రూపొందిస్తున్నామన్నారు. దామినేడు, శ్రీనివాసపురం, పద్మావతి నగర్, సాయినగర్, కరకంబాడి, సీతారాం నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై సమగ్రంగా చర్చించామని, సంబంధిత అధికారుల నుంచి నివేదికలు సేకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. తిరుపతి నగర ప్రాంతంలో వివిధ రకాల భూ వర్గీకరణల కారణంగా దశాబ్దాలుగా సమస్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. మఠం భూములు, చెరువులు, కాలువలు, వాగులు, రివర్ పోరంబోకు తదితర భూములపై వేలాది కుటుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నప్పటికీ పూర్తి హక్కులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దామినేడు ప్రాంతంలో సుమారు 262 ఎకరాల్లో సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్నాయని, అనేక సంవత్సరాలుగా భూముల కొనుగోలు విక్రయాలు జరిగినప్పటికీ రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు, విద్యా అవసరాల కోసం ఆస్తులను వినియోగించుకునే అవకాశం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేదలకు భూ హక్కులు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించినట్లే, ప్రస్తుతం ఉన్న సమస్యలపై కూడా చట్టబద్ధమైన పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. డీకేటీ భూములు, పీవోటీ నిబంధనల కారణంగా ఉత్పన్నమైన సమస్యలను కూడా అధ్యయనం చేసి, చట్టబద్ధంగా ప్రజలకు హక్కులు కల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. రూరల్ మరియు అర్బన్ ప్రాంతాల్లో ఎక్కడెక్కడ భూ సమస్యలు ఉన్నాయో గుర్తించి, అవసరమైతే కేబినెట్ స్థాయిలో నిర్ణయాలు తీసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. తిరుపతిని రాష్ట్ర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఉపాధి అవకాశాలు పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తిరుచానూరు




మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ఆమోదం లభించిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఆవిలాల చెరువు అభివృద్ధికి తొలి దశలో రూ.31 కోట్లతో టెండర్లు పిలిచామని, మొత్తం రూ.110 కోట్ల వ్యయంతో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు. పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, తిరుపతికి వచ్చే భక్తులు అదనంగా ఒకటి లేదా రెండు రోజులు గడిపేలా మౌలిక సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా తిరుపతి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. ఆవిలాల భూముల అంశంపై జరుగుతున్న ప్రచారాలన్నీ వాస్తవాలకు విరుద్ధమని, సంబంధిత వ్యవహారాల్లో కోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ అధికారుల నిర్ణయాలు, చట్టబద్ధ ప్రక్రియల అనంతరమే చర్యలు జరిగాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికల ద్వారా వ్యక్తులపై ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని అంశాలపై కేసులు నమోదయ్యాయని, పరువు నష్టం దావాలు కూడా దాఖలు చేశామన్నారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించే, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మఠం భూముల సమస్యలపై ఎండోమెంట్స్ శాఖ అధికారులు, మంత్రులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, హక్కుదారులతో చర్చలు జరిపి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైతే తానే స్వయంగా సంబంధిత వర్గాలతో సమావేశమై సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. భూ సమస్యలపై వందలాది మంది ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించామని, త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి, తిరుపతి, చంద్రగిరి మరియు పరిసర ప్రాంతాల్లోని భూ సమస్యల పరిష్కారానికి తుది కార్యాచరణ రూపొందిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, ఏపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఆడుదాం ఆంధ్రాలో వందకోట్ల దుర్వినియోగం

అమరావతి,జూన్ 24 ప్రజా సీమ

ఆడుదాం ఆంధ్రా' అక్రమాలపై విజిలెన్స్ నివేదిక త్వరలోనే బయటకు వస్తుందని క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రూ.100 కోట్లకుపైగా ఇందులో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్న ఆయన.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరన్నారు. డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ అమల్లో సూక్ష్మ లోపాలు కూడా లేవని తేల్చి చెప్పారు. క్రీడల కోటాలో 3శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల .. గత రెండేళ్లలో 800 మందికి పైగా ఉద్యోగాలు సాధించారన్నారు. ఖేలో ఇండియా పథకం నిధులు రూ.75 కోట్లతో రాష్ట్రంలో మైదానాలను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రెండేళ్లలో క్రీడలు, యువజన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలకు ప్రోత్సాహం అందించాం.

ప్రజాసీమ

# కాంగ్రెస్ పార్టీకి యువతే ప్రధాన బలం

**- ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ స్పష్టం- పార్టీ యువజన విభాగం నాయకులకు ఘనసన్మానం**





**మదనపల్లె (ప్రజా సీమ) :**

దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,యువత సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. రెడ్డీ సాహెబ్ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో మీనా కుమారి,బండపల్లి ఈశ్వరయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన యువజన రాష్ట్ర కార్యదర్శి సి.రెడ్డీ చైతన్య, అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బి.శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎస్.గుల్షన్ లను దుశ్శాలువతో సన్మానించి, పూలబోకేలు అందించి ఘనంగా సన్మానించి అభినం దించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ యువతతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీలో మాత్రమే యువజన విభాగాన్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా నిర్వహించిన ఓటింగులో రాష్ట్ర కార్యదర్శి సి.రెడ్డీ చైతన్య,అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బి.శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎస్.గుల్షన్ కాంగ్రెస్ పార్టీ యువనాయకుల మద్దతు,పనితీరు ఆధా రంగా ఎన్నిక కావడం సర్వత్రా అభినంద నీయ మన్నారు. గ్రామస్థాయి నుంచి యువతను చైతన్య పరచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయా లని సూచించారు. ముఖ్యంగా సర్ పైన అపోహలు లేకుండా, ప్రజలను చైతన్య పరచి ప్రతి ఓటరు తమ ఓటు హక్కు పొందడానికి అవకాశం కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శి సి.రెడ్డీ చైతన్య,అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బి.శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎస్.గుల్షన్ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని ప్రకటిం చారు. సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పైన ఓటర్లకు అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో పర్యటి స్తామని తెలిపారు.తమకు అప్పగించిన భాద్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రదానమంత్రి చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమలో సీనియర్ నాయకురాలు మీనా కుమారి, నాయకులు బండపల్లి ఈశ్వరయ్య, పాలేటి,నాగరాజు, మహమ్మద్ అలీ, జీవన్,హబీబ్,రఫీ,ఆర్. జగదీష్, సోహెల్, సాధిక్, తాహీర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి బాధితుడుకి

# ఎంపీ మిథున్ రెడ్డి భరోసా

**- పీఎం సహాయ నిధి నుండి రూ.3 లక్షల మంజూరు**

**- మంజూరు లేఖను అందజేసిన సమన్వయకర్త నిసార్ అహమద్**

**మదనపల్లె (ప్రజా సీమ) :**



పట్టణంలోని ఇందిరానగర్ నివాసి గొల్లపల్లి అబ్దుల్ ఖయ్యూం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బెంగళూరులోని రామయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయన వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రధానమంత్రి సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుండి రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు.ఈ మేరకు మంజూరైన నిధులకు సంబంధించిన అధికారిక లేఖను మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ అబ్దుల్ ఖయ్యూం సతీమణి ఫౌజియాకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజా ప్రతినిధుల బాధ్యత అన్నారు.అబ్దుల్ ఖయ్యూం కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ప్రధాని సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు అయ్యేలా విశేష కృషి చేశారు.ఈ సహాయం వారి కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని ఆశిస్తున్నామన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తున్నారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం కృషి చేయడం ఆయన ప్రత్యేకత.భవిష్యత్తులో కూడా అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ ఖయ్యూం కుటుంబ సభ్యులు తమకు పెద్దమనసుతో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్,రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లియాఖత్ ఆలీలకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు జింకా చలపతి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,నాయకులు లియాఖత్ ఆలీ,తట్టి నాగరాజ రెడ్డి,ఎన్.నవాజ్,తాళే సుబ్రహ్మణ్యం,మొహమ్మద్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు విస్మరించడంపై

# మున్సిపల్ వర్కర్స్ ఆగ్రహం

**- మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి- ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**

**మదనపల్లె (ప్రజా సీమ) :**




మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,మంత్రివర్గ సమావేశంలో మున్సిపల్ కార్మికుల సమస్యలకు ఎందుకు ప్రాధాన్యం ఇవ్వలేదని,ఎన్నికల హామీలు రెండు సంవత్సరాలు అవుతున్నా ఎందుకు అమలు చేయలేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,వ ఋన్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు మస్తాన్,జిల్లా కార్యదర్శి దేవా ఆరోపించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం మదనపల్లిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ,ఎన్నికల సమయంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో కూడా మున్సిపల్ కార్మికుల సమస్యలు చర్చకు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శ నమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులు తక్కువ వేతనాలతో,ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించు కోకపోవడం బాధాకరమన్నారు.పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు,విద్య,వైద్యం, ఇళ్ల అద్దెల భారంతో కార్మిక కుటుంబాలు తీవ్రఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కనీస వేతనం రూ.35 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు తగిన గౌరవం,తగిన వేతనం కల్పించాలని,కోర్టు తీర్పులను అమలు చేయా లని డిమాండ్ చేశారు.డైలీ వేజెస్ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్,ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, గజపతి, ఇంద్రాణి,జానకి,రాధా,వాసు,నరసింహులు,లోకేష్,భాస్కర్,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతం పచ్చదనం పెంచాలి

## కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్

**సిద్దవటం( ప్రజా సీమ)**

కడప చెన్నై జాతీయ రహదారి కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రాజీవ్ స్మృతి వనంలో విత్తనాల నిల్వ కేంద్రాన్ని కడప డిఎఫ్ వినీత్ కుమార్ ప్రారంభించారు మండలంలోని జే ఎం జే కాలేజ్ సమీపాన ఉన్న రాజీవ్ స్మృతి వనంలో బుధవారం కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ అటవీ విత్తనాల నిల్వ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ ప్రాంతంలో ఉండే ఎర్రచందనం, కానుగ, నేరేడు, చింత,ఉసిరి, వెదురు, నార ఏపీ, అటవీ మొక్కల విత్తనాలను నిల్వ ఉంచేందుకు విత్తనాల కేంద్రాన్ని ప్రారంభించామని పర్యావరణ పరిరక్షణకు అణువుల పెంపకానికి విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాతావరణం లో మార్పులు చెంది వర్షాలు పడేటప్పుడు మెత్తని భూమిలో విత్తనాలు చల్లితే మొక్కలుగా పెరిగి కొండ ప్రాంతం పచ్చదనంతో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పచ్చదనాన్ని పెంచేందుకు విత్తన బంతు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అటవీ ప్రాంతాలు పచ్చదనంతో ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎఫ్ స్వామి వివేకానంద, కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు,, సోషల్ ఫారెస్ట్ రేంజర్, ఓబులేసు, టి యం, గంగయ్య, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు





# నేడు శీతల గంగమ్మ తల్లి 23వ వార్షికోత్సవ వేడుకలు

**సిద్ధవటం ప్రజా సీమ**



సిద్ధవటం మండలం మాధవరం-1 పార్వతి పురం గ్రామంలోని శ్రీ శీతల గంగమ్మ తల్లి 23వ వార్షికోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించ నున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంక రించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం వేద మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి 108 బిందెలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణ, అర్చనలు, మహా మంగళ హారతి కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు.రాత్రి అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి మహిమలను కీర్తించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ వేడుకలకు మాధవరం-1 పార్వతిపురంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు.వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ఆలయ కమిటీ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శీతల గంగమ్మ తల్లి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందాలని ఆలయ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# రైల్వే కోడూరు పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు

**- రూ.3.70 లక్షలకుపైగా పెనాల్టీలు విధింపు.**

**రైల్వే కోడూరు (ప్రజా సీమ ):**



తిరుపతి జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో మోటారు వాహన తనిఖీ అధికారులు రైల్వే కోడూరు ప్రాంతంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మోటారు వాహన చట్టం మరియు నిబంధ నలను ఉల్లంఘించిన 20 వాహనాలపై కేసులు నమోదు చేశారు. తనిఖీల సంద ర్భంగా త్రైమాసిక పన్ను చెల్లించకుండా నడుపు తున్న ఒక ఇన్నోవా వాహనాన్ని గుర్తించి, రూ.2,20,000 పెనాల్టీ విధించి వాహ నాన్ని స్వాధీనపరచు కున్నారు. అదే విధంగా, అధిక బరువుతో ప్రయాణిస్తున్న రెండు లారీలపై రూ.50,000 అపరాధ రుసుము విధించారు. అలాగే త్రైమాసిక పన్ను చెల్లించని ఇతర వాహనాలపై కలిపి రూ.1,00,000 పెనాల్టీ విధించారు.ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారులు వెంకటరమణ నాయక్ మరియు ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వాహన యజమానులు మరియు డ్రైవర్లు విధిగా మోటారు వాహన చట్టాలు, నియమ నిబంధనలను పాటించాలని, వాహనాలకు సంబంధించిన పన్నులు, పత్రాలు ఎప్పటికప్పుడు చెల్లుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాసీమ

# మత్తుపదార్థాల నిర్మూలన,రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

- ఉచిత హెల్మెట్ల పంపిణీ,భారీ బైక్ ర్యాలీ

- హాజరైన అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లెలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత,మత్తు పదార్థాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.బుధవారం వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి 100 ఉచిత హెల్మెట్లను పంపిణీ చేసి,ప్రమాదాల బారిన పడకుండా ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఎస్పీ ఆదేశాలతో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి యువతలో చైతన్యం కోసం పోలీసు ప్రధాన కార్యాలయం నుండి అన్నమయ్య సర్కిల్ వరకు భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం చాడేశ్వరి సర్కిల్ వద్ద మత్తుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టి,ఆరోగ్యకరమైన మత్తురహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ బృహత్తర కార్య క్రమంలో నోడల్ ఆఫీసర్ ఆర్.వి.కృష్ణ కిషోర్,వెలుగు సంస్థ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి,సర్వోదయ ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి,ట్రాఫిక్ సీఐ గురునాథ్,ఇతర పోలీసు,మున్సిపల్,ఆసుపత్రి సిబ్బంది విశేషంగా పాల్గొన్నారు.






# డేంజర్ లో గుంజన

## వంతెన నాణ్యతను పరిశీలించని అధికారులు

## భయబ్రాంతులకు గురవుతున్న వాహనదారులు

చిట్వేలి (ప్రజా సీమ)

చిట్వేలి నడిబొడ్డున గుంజన నదిపై ఉన్న వంతెన రానురాను నె రలు చీలి వినప కమ్ములు బయటపడుతున్న బ్రిడ్జిపై వెళు తున్న ప్రయాణికులు వాహనదారులు చూసి భయ భ్రాంతులకు గురవుతున్న అదేమవుతుంది లే అన్న నిర్లక్ష్యంతో ఆర్ అండ్ బి అధికారులు ఉంటున్నారని ఆరోపణలు ప్రయాణికులు గుప్పిస్తున్నారు. పొడవుగా ఉన్న వంతెన కావడంతో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు కమ్ములు బయటపడ్డ దృశ్యాలను చూసినవారు ఏ క్షణంలో ఏమైనా జరుగుతుందేమోనని భయపడాల్సి వస్తుందని వాహనాలు నడిపే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇనుప కడ్డీలు ఎందుకు బయటపడ్డాయి. వంతెనపైన మూడు చోట్ల సిమెంటు లేచిపోయి కమ్ములు బయటపడటం వల్ల ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా ఆ వర్ధన పట్ల అధికారులు ఉన్నారు. ప్రజలకు అర్థం కాక ఎవరికి చెప్పాలి చూస్తూ వెళ్లాల్సిందేనా అని వారికి వారే టీ దుకాణాల వద్ద మాట్లాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్రికల్లో సమస్యను ప్రచురించిన స్పందించని ఆర్ అండ్ బి అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకునే సామెత ఈ అధికారులకు




వర్తిస్తుందేమోనని చిట్వేలి ప్రజలు అంటున్నారు. ప్రమాదం జరగకముందే వంతెన నాణ్యతను పరిశీలించి బయటపడ్డ కమ్ముల వద్ద గట్టిగా మరమ్మతులు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపేలా ఆర్ అండ్ బి అధికారులు చొరవ చూపాలని ప్రయాణికులు వాహనదారులు చిట్వేలి ప్రజలు ఆర్ అండ్ బి అధికారులను కోరారు.



# రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు.






- 8 మంది నిందితుల అరెస్ట్ -- రూ. 3,00,000/- నగదు, నాలుగు వాహనాల స్వాధీనం.

- కర్ణాటక, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన నిందితుల ముఠాగా గుర్తింపు.

- ప్రత్యేక పోలీసు బృందం సమన్వయంతో దర్యాప్తు నేరాలకు పాల్పడే ముఠా అరెస్టు.

తిరుపతి (ప్రజాసీమ)

తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం పరిధిలోని శ్రీకాళహస్తి--తిరుపతి జాతీయ రహదారి లో అంజిమేడు బస్ స్టాప్ సమీపంలోని దీప్ పంజాబీ దాబా వద్ద 15-06-2026న జరిగిన రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును తిరుపతి జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నగదు మరియు నేరానికి వినియోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ (పరిపాలన) శ్రీ ఆర్ల శ్రీనివాసులు గారు వెల్లడించారు. కేసు దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టు, స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాల వివరాలను మీడియాకు వివరించారు.

ఫిర్యాదుదారు రవీంద్రరెడ్డి అలియాస్ వేణు తన వద్ద ఉన్న రూ.15 లక్షల నగదుతో ప్రయాణిస్తుండగా, నిందితులు ముందస్తు పథకం ప్రకారం అతనిని అడ్డగించి కత్తితో బెదిరించి నగదును అపహరించారు. అనంతరం ఫిర్యాదుదారుతో పాటు ఉన్న బాబురెడ్డిని ఇన్నోవా వాహనం నుండి బలవంతంగా దింపివేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఏర్పేడు పోలీసులు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. అదనపు ఎస్పీ (పరిపాలన) ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో, రేణిగుంట ఎస్డీపీవో వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటైంది. దర్యాప్తులో భాగంగా 23-06-2026 సాయంత్రం ఏర్పేడు మండలం నీలాద్రి అపార్ట్‌మెంట్స్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో కేసులోని ఆా-2 నుండి ఆా-9 వరకు ఉన్న ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో వారు నేరానికి



పాల్పడినట్లు అంగీకరించారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి దోచుకున్న నగదులో భాగంగా సుమారు రూ.3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నేరానికి వినియోగించిన ఒక ఇన్నోవా వాహనం, రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లు, ఒక స్విఫ్ట్ కారు సహా మొత్తం నాలుగు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రధాన నిందితురాలు ఏ-1 లక్ష్మీకాంతమ్మ ప్రస్తుతం పరారీలో ఉండగా, ఆమెను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తులో నిందితులు కర్ణాటక రాష్ట్రంతో పాటు చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. వీరిలో కొందరిపై గతంలో మోసం, దోపిడీ, దొంగతనం తదితర కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**అరెస్టు అయిన నిందితుల వివరాలు,,,**

1.బాలసాల దామోదరం (54), నల్లంగాడు గ్రామం, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా.

2.పాసల వెంకటరమణ (49), శ్రీనివాస మంగాపురం, తిరుపతి.

3.మునియప్ప వేంకటాచలపతి (54), కోలార్ జిల్లా, కర్ణాటక.

4.నారాయణస్వామి (52), కోలార్ జిల్లా, కర్ణాటక.

5.సయ్యద్ రోషన్ (36), మొగిలివెంకటగిరి గ్రామం, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా.

6.ఏ.అంజి ఏ మిద్దింటి అంజి (25), గంగాపురం గ్రామం, గంగవరం మండలం, చిత్తూరు జిల్లా.

7.మద్దిపట్ల గుణశేఖర్ (58), జీవకోన మెయిన్ రోడ్, తిరుపతి.

8.నసిన శ్రీనివాసులు (46), పునుగుంటపాలెం గ్రామం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా.ఈ కేసును ఛేదించడంలో ఏర్పేడు సీఐ బి. శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐలు ఎన్. శ్రీకాంత్ రెడ్డి, కె. రవిప్రకాష్ మరియు పోలీసు సిబ్బంది విశేష కృషి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతు ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి,,,**

ఇటీవలి కాలంలో అధిక మొత్తంలో నగదు రవాణా చేసే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు ముందస్తుగా సమాచారాన్ని సేకరించి దోపిడీలు, మోసాలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరు నేరగాళ్లు తాబేలు కనిపించడం, మూడు తలల పాము దర్శనం, ప్రత్యేక పూజలు చేస్తే అదృష్టం కలుగుతుందని, భారీ లాభాలు వస్తాయని, దాచిన నిధులు లభిస్తాయని వంటి మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని ప్రజలను నమ్మించి డబ్బులు కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరు విలువైన వస్తువులు, బంగారం, పురాతన నాణేలు, అరుదైన వస్తువుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వ్యక్తుల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలి.

పెద్ద మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను తీసుకెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. నగదు రవాణా, ప్రయాణ వివరాలు లేదా విలువైన వస్తువులకు సంబంధించిన సమాచారాన్ని అనవసరంగా ఇతరులతో పంచుకోవద్దు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా మోసపూరిత ప్రలోభాలు ఎదురైన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930, మహిళల సహాయం కోసం 181 నంబర్లను సంప్రదించాలని తిరుపతి జిల్లా పోలీసులు సూచించారు.

# గ్రామాల అభివృద్ధికి ముందుంటాం





-అడ్డుకోవాలని చూస్తే అడ్రెస్ లేకుండా పోతారు,,,

-గత వైకాపా ప్రభుత్వం అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం,,

-ఐక్యతతో కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడదాం

-నూతన సీతారాముల ఆలయానికి భూమి పూజ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు

వీరబల్లె(ప్రజా సీమ)

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అడ్డుకోవాలని చూసే పార్టీలు అడ్రస్ లేకుండా పోతాయని, ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అన్ని కుల మతాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలువుతుందని గత వైకాపా ప్రభుత్వంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు.బుధవారం నాడు వీరబల్లె మండలం,గడికోట గ్రామపంచాయతీ ,యర్రపాపి రాజు గారి పల్లె గ్రామం నందు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ - గ్రామ సమావేశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్నికల హామీలతో పాటు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు చమర్తి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో నాయకులు,కార్యకర్తల ఐక్యమత్యంతో కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహద పడదామని జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి నూతన సీతారాముల ఆలయానికి సంబంధించిన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి చమర్తి జగన్ మోహన్ రాజు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ శ్రీ సీతారాముల ఆలయానికి భూమి పూజ నిర్వహించడం గ్రామానికి ఎంతో శుభ పరిణామం , పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ పెద్దలు,యువత, గ్రామ ప్రజలందరికీ చమర్తి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో



ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు , నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాసీమ

# ఎంపీ మిథున్ రెడ్డి మదనపల్లికి

# ఏం చేశారో చెప్పాలి





## - అభివృద్ధి,సంక్షేమంపై చర్చకు నేను సిద్ధం - మీరు సిద్ధమా

## - వైకాపా నేతలకు ఎమ్మెల్యే బహిరంగ సవాల్

## - టౌన్ బ్యాంక్ ఆరోపణలపై విచారణకు అభ్యంతరం లేదు

## - శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా వ్యాఖ్యలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వైసీపీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే తాను మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు.బుధవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టౌన్ బ్యాంకుపైన ఎంపీ చేసిన ఆరోపణలపై సిఐడి లేదా సిబిఐతో విచారణకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.మదనపల్లె రింగ్ రోడ్ బైపాస్ కోసం కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి 470 కోట్ల అంచనాతో డిపిఆర్ అందజేశామని గుర్తు చేశారు.శత సంవత్సరాల చరిత్ర కలిగిన బిటి కళాశాలకు చెందిన 1500 కోట్ల రూపాయలు ఆస్తులను మూడు కోట్ల రూపాయలతో ప్రహరీ గోడలు నిర్మించి భద్రత కల్పించింది తానేనని గుర్తుచేశారు. నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాలు కాలంలో 900 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశామన్నారు.మదనపల్లె జిల్లా కోసం ఎదురు చూసిన ప్రజల ఆకాంక్షలను నాలుగు మంత్రి పదవుల కోసం తాకట్టు పెట్టిన మీరు జిల్లా అభివృద్ధి కోసం ఏదైనా చేసిన దాఖలాలు ఉన్నాయా అని నిప్పులు చెరిగారు. ఏడాదికి ఐదుకోట్లు ఎంపీ నిధులు వస్తాయని,ఇందులో మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ఏమి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్ష వైసిపి నైతిక విలువలు కోల్పోయిందని ఏద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మదనపల్లె జిల్లా ఇవ్వడమే కాకుండా,రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్య నివ్వడం జరుగుతోందని చెప్పారు.మెడికల్ కళాశాల నాణ్యతపై అసెంబ్లీ సాక్షిగానే తాను గళం వినిపించడం జరిగిందని,విచారణకు కమిటీ వేయాలని అందులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభ్యుడుగా చేర్చాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు.మెడికల్ కళాశాల నిర్మాణంలో ఇప్పటికే 65 కోట్ల నిధులు నాసిరకం పనులతో దుర్వినియోగం చేశారని ఆరోపించారు.భూ కబ్జాల గురించి మాట్లాడితే గత వైసిపి నాయకుల చిట్టా బయట పెట్టేందుకు సిద్ధమని ప్రకటించారు.దశాబ్ద కాలంలో జరగాల్సిన అభివృద్ధిని గత రెండు సంవత్సరాలు కాలంలో చేసి చూపించామని స్పష్టం చేశారు.మదనపల్లె - నిమ్మనపల్లి, రామసముద్రం, మదనపల్లె - బెంగుళూరు రోడ్డు కర్ణాటక బార్డర్ వరకు రోడ్ల అభివృద్ధి,కాలనీలలో సిమెంట్ రోడ్లు,బిటి రోడ్లు,పూర్తిచేసిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనన్నారు.మదనల్లె పట్టణం సిటిఎం రోడ్లోనూ తొలుత సీసీ డ్రైయిన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు టెండర్లు పిలవడం జరిగిందని,కాలువ నిర్మాణం పూర్తి కాగానే రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు.డీఎస్సీలో అర్హత సాధించిన 16 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.ఈ సమావేశంలో పరిశీలకులు అబ్జర్వర్ నెట్టెం వెంకటేష్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,పట్టణ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్ తేజ,రాటకొండ భారతి,తలారి రాధ,విజయమ్మ, బైగారి భారతి నాయుడు,పులి మహాలక్ష్మి, నాగమణి,జాఫరన్నీషా,రామిశెట్టి నీలకంఠ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,బాలు స్వామి,రామిశెట్టి కృష్ణ (కమలామఠ్రి),యఠ్రబల్లి వెంకటరమణారెడ్డి,శ్రీరామ సహదేవ నాయుడు, జంగాల వెంకటరమణ,సూదిళ్ల సుధాకర్, చల్లా నరసింహులు,పూల మురళి,రాయచోటి శశి కుమార్, బోనాసి జాన్ బాబు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,జి.వి.నాయుడు,కొప్పల హరినాథ్,బీదం గురునాథ్ యాదవ్,డి.రమేష్ రెడ్డి,గౌస్ అజామ్,కాశీ శ్రీరామ్ వాల్మీకి,ప్రభాకర్,బాలమాలి శేఖర్,లతీఫ్,సురేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి వర్ధిని దేవి సమేత శాంతి లింగేశ్వర స్వామి 137వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**



తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతి వర్ధిని దేవి సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వామి వారి 137వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 25వ తేదీ గురువారం ధ్వజారోహణ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభం కాను న్నాయి. జూలై 4వ తేదీన ఏకాంత సేవతో ఉత్సవాలు ముగియ నున్నట్లు ఆలయ భక్త కమిటీ సభ్యులు తెలిపారు.సుమారు 510 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ ప్రాచీన శివాలయం, అనంతరం లింగాయుత వంశోద్ధా రకుడు కీర్తిశేషులు ఊటుకూరు గుండప్ప గారు ప్రాకారాలతో పాటు ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేసి పునర్నిర్మాణం చేపట్టినట్లు ఆలయ చరిత్ర తెలియజేస్తోంది. కలియుగ కైలాసంగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి దివ్యధామంగా విరాజిల్లుతూ, చుట్టుపక్కల ప్రాంతాల్లో విశేష ఖ్యాతిని సంపాదించుకుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా వస్తోంది.ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు భక్త కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "అందరూ ఆహ్వానితులే... స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దైవానుగ్రహం పొందండి" అని భక్త కమిటీ సభ్యులు కోరారు.

## పుల్లంపేట తాహసిల్దార్ మురళీకృష్ణ

**పుల్లంపేట(ప్రజా సీమ)**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల నూతన తాహసిల్దార్ గా మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతి సీఎంఓ కార్యాలయం నుంచి బదిలీపై పుల్లంపేటకు వచ్చిన ఆయనకు రెవెన్యూ శాఖ సిబ్బంది స్వాగతం పలికి, తమను తాము పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. మండల ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమైన ఆయన ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సర్వే పురోగతిపై ఆరా తీశారు. సర్వే నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. తదుపరి ఎన్ఫోర్స్మెంట్. డీటీ పుల్లంపేట మండల రేషన్ డీలర్లతో సమావేశమైన తాసిల్దార్ మురళీకృష్ణ, ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా సేవలు అందించాలని డీలర్లకు సూచించారు.



# మిట్స్ వర్సిటీలో లాంఛనంగా ఏఐ ట్రైనింగ్ హబ్ ప్రారంభం

## - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి






**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ది టైమ్స్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతలను విద్యా,పరిశోధన మరియు పరిపాలనా రంగాలలో సమర్థవంతంగా వినియోగించేందుకు "ఏఐ ట్రైనింగ్ హబ్"ను వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు భవిష్యత్తును నిర్దేశించే కీలక సాంకేతికతగా మారిందని,ఆసక్తి కలిగిన అధ్యాపకులు ముందుకు వచ్చి శిక్షణ పొందాలని తెలిపారు. ఏ ఐ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు మిట్స్ యూనివర్సిటీ పూర్తి మద్దతు అందిస్తుందని, ఇది కేవలం తొలి దశ మాత్రమేనని, తదుపరి దశల్లో పరిశ్రమలలో అనుభవజ్ఞులైన ప్రముఖ ఏ ఐ నిపుణులను ఆహ్వానించి ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఏఐ ద్వారా రోజువారీ పనులను మరింత సులభతరం చేసుకునే అనేక అవకాశాలు ఉన్నప్పటికీ వాటి వినియోగంపై చాలామందికి పూర్తి అవగాహన లేదన్నారు.యూనివర్సిటీలోని సుమారు 400 మంది అధ్యాపకులు,300 మంది బోధనేతర సిబ్బందిని ఏఐ సామర్థ్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.మొదటి దశలో అందరికీ అవసరమైన ప్రాథమిక ఏఐ సాధనాలపై శిక్షణ అందించగా,రెండో దశలో బోధన, పరిశోధన, పరిపాలన తదితర రంగాలకు అనుగుణంగా ప్రత్యేక మాడ్యూళ్లలో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. (ఫ్యూచర్-రెడీ ఇన్నోవేషన్ ఏ మిట్స్) అనే లక్ష్యంతో ప్రారంభమైన ఏఐ ట్రైనింగ్ హబ్ ద్వారా జ్ఞానం,నైపుణ్యాలు మరియు సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించి భవిష్యత్‌కు సిద్ధమైన విద్యావాతావరణాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు చాట్ జిపిటి,జెమినీ వంటి ఏ.ఐ సాధనాలను విస్తృతంగా వినియోగిస్తున్న నేపథ్యంలో అధ్యాపకులు కూడా ఏఐ సాంకేతికతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బోధన, అసైన్ మెంట్ల రూపకల్పన,పరిశోధన,ప్రజెంటేషన్ల తయారీ, జాతీయ విద్యావిధానం (ఎన్.ఈ.పి) వంటి విస్తృత పత్రాల విశ్లేషణలో ఏఐ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అధ్యాపకులు నిరంతరం కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సనత్ హెగ్డే,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పాత్రికేయుల సహకారం ఎంతో అవసరం

### - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం ప్రత్యేక ముఖాముఖి, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు మీడియా సహకారం కీలకమని పేర్కొంటూ,మారుమూల గ్రామాల్లోని ప్రజా సమస్యలను సైతం తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కోరారు.గంజాయి,అక్రమ మద్యం,ఎర్రచందనం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని,మహిళలు మరియు బాలబాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. సామాన్యులకు ఫ్రెండ్లీ పోలీసింగ్ చేరువ చేసి ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం జరిగేలా చూస్తామని,అదే సమయంలో నేరస్తుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని భరోసా ఇచ్చారు.సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మీడియాకు సూచించి,విలేకరులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో వారి సమస్యలను పరిష్కరిస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు.



# జిల్లాలో నిష్పక్షపాతంగా సర్ ప్రక్రియ

## -పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఇంటింటి సర్వే-బీఎల్‌వోల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జూన్24ప్రజా సీమ :**

ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి అనుగుణంగా జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను నిష్పక్షపాతంగా జరిగేలా చూస్తున్నామని.. ఇంటింటి సర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో సుశిక్షితులైన 1,792 మంది బీఎల్‌వోలు ఉన్నారని.. వీరిద్వారా ఇంటింటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా మొత్తంమీద 85,044 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయినట్లు తెలిపారు. బీఎల్‌వోలు, అధికారులు ఈసీఐ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలని, ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిబద్ధతతో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనాలని.. ఎన్యూమరేషన్ ఫారాలను నింపి సంబంధిత బూత్‌స్థాయి అధికారులకు త్వరితగతిన అందజేసి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

# భక్తిశ్రద్ధల నడుమ ఓం శక్తి అమ్మవారి దేవాలయం ప్రారంభం

**- హాజరైన కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని కుమారపురం నందు నూతనంగా నిర్మించిన ఓంశక్తి దేవాలయ ప్రారంభోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.కుమారపురం వాసుల ఆహ్వానం కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆలయ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయనకు అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఓం శక్తి అమ్మవారి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని,శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని ఆకాంక్షించారు.ఓం శక్తి ఆలయం ప్రారంభోత్సవానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.అదేవిధంగా ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ,సహకారాలు అందజేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రవీంద్ర మాదిగ,బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టాలు ఉన్నా పేదలకు గూడు లేదు

- కురగొండలో భూములపై గందరగోళం
- హక్కుల కోసం అడిగితే దాడులుడ బాధితుల వేదన..
- అక్రమ కట్టడాలతో పేదలకు అన్యాయండ అధికారుల దృష్టికి ఫిర్యాదు
- రెవెన్యూ రికార్డులు లేవు కానీ భూములు ఆక్రమణలో!

**ప్రజా సీమ ప్రతినిధి ఓజిలి :-**

తిరుపతి జిల్లా ఓజిలి మండలం కురగొండ గ్రామంలో సంచలన భూమి వివాదం వెలుగులోకి వచ్చింది. సర్వే నంబర్ 277లో 1998లో ప్రభుత్వం 48 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. లబ్ధి దారులకు అధికారికంగా పట్టాలు కూడా అందజేయబడినాయి. అయితే, అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఈ భూములను ఆక్రమించినట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.వారి వద్ద ఎటువంటి రెవెన్యూ రికార్డులు లేకపోయినా స్థలాలను స్వాధీనం చేసుకున్నారని బాధితులు అంటున్నారు.రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు నిర్మించారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. "మాకు పట్టాలు ఉన్నాడ నివాసం లేదు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై కురగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డాక్టర్ అంకయ్య ఆధ్వర్యంలో బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల తహసీల్దార్ మిట్టపల్లి అశోక్ రెడ్డిని కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తమ హక్కు ల కోసం అడిగితే తమపై దాడులకు దిగుతున్నారని బాధితులు ఆరోపిస్తు న్నారు.ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా యి వెంటనే స్పందించిన తహసీల్దార్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు.సర్వే అధికారులు, రెవెన్యూ సిబ్బందిని పంపించి పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని తెలిపారు.బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కొంత ఊరట కలిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లెలి అంకయ్య, బద్దెలు రవి,రాగిమణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అనీల్ కుమార్ రెడ్డి కర్మలకు చెవిరెడ్డి లక్ష్మీ హాజరు

**ప్రజా సీమ : రామచంద్రాపురం.**

రామచంద్రాపురం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మనోహర్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. అనంతరం ఆ ఇంటి దగ్గర నిర్వహించిన దశ దిన కర్మక్రియలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెబుతూ, ఈ కష్ట కాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొని అనిల్ కుమార్ రెడ్డికి నివాళులర్పించారు.



# మైలపల్లి పంచాయతీలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చిట్వేలి (ప్రజా సీమ)**

"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే స్ఫూర్తితో ప్రజల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజలకు కష్టసమయంలో "మీ ఇంటి పెద్ద కొడుకుగా నేను అండగా ఉంటాను" అని ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి, సిఫారసుతో చిట్వేల్ మండలం మైలపల్లి, పంచాయతీ రాచపల్లి, గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వారి స్వగృహంలో అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద మంజూరైన చెక్కులు:

శ్రీ రాఘవ నాగరాజు కి -- ?40,360/-
శ్రీమతి చొక్కరాజు సుబ్బలక్ష్మమ్మ కి -- ?23,600/-

ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి, కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ వెంకటేష్ రాజు, యూనిట్ ఇంచార్జ బండారు శివ, మైలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రాజు, స్కూల్ కమిటీ చైర్మన్ శంకర్ రాజు, చిట్వేల్ గ్రామ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్, సి. కందులవారిపల్లి మాజీ ఉపసర్పంచ్ బాలు రెడ్డయ్య, సుబ్బరాజు, అజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక యువత పెద్ద ఎత్తున హాజరై, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న



కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు వ్యక్తం చేశారు.

# సర్ కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు విజవంతం చేయాలి

**- రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు– ఎమ్మెల్యే షాజహాన్ బాషా,చమర్తి జగన్మోహన్ రాజు పిలుపు**





**మదనపల్లె (ప్రజా సీమ) :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని తెలుగుదేశం పార్టీ ఓట్లు తొలిగించకుండా కాపాడుకోవాలని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాజంపేట టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతం,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విస్తరణ లక్ష్యంగా మదనపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నెలవారి క్యాడర్ సమావేశం,సర్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు అధ్యక్షత వహించగా,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,పార్లమెంట్ కమిటీ సభ్యులు,అసెంబ్లీ స్థాయి నాయకులు,పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, గ్రామస్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయడంతో పాటు సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్దేశించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు.ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా వివరించాలని కోరారు.పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేస్తే రాజంపేట పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమయ్యేలా కృషి చేయాలన్నారు. అనంతరం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల కష్టమే పార్టీ విజయాలకు పునాది అని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి దార్శనికతను,నారా లోకేష్ యువ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి చేర్చాలని సూచించారు.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం,సమన్వయంతో పనిచే యాలని సంకల్పించారు.ఈ సమావేశంలో టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.ఎం రఫీ, టిడిపి పట్టణ,రూరల్ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ,దేవరింటి శ్రీనివాసులు, రామసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు సీతప్ప, తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పూసా చంద్ర మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాధ,పులి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత, వ్యక్తిత్వ వికాసంపై శక్తి బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమం

- బాల కార్మిక వ్యవస్థ, బాలల అదృశ్యం, కిడ్నాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని సూచన.
- మొబైల్ గేమ్స్ వ్యసనం, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తలపై అవగాహన.
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, విద్య విలువలపై చైతన్యం కల్పించిన పోలీసులు.

**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో శక్తి బృందం సభ్యులు తిరుపతిలోని నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్‌లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బాలల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ చట్టరీత్యా నేరమని, బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. అలాగే బాలల అదృశ్యం, కిడ్నాప్‌ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, అపరిచిత వ్యక్తులతో మాట్లాడేటప్పుడు లేదా వారిని అనుసరించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ గేమ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అధికంగా మొబైల్ గేమ్స్‌కు అలవాటు పడటం వల్ల విద్య, ఆరోగ్యం, మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావాలు పడతాయని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని సూచించారు.అలాగే క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి అవసరమైన



లక్షణాలపై చైతన్యం కల్పించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని, విద్య జీవితంలో అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. సమాజంలో ఇటీవల బాలలకు సంబంధించిన వివిధ ఘటనలు, కేస్ స్టడీలను ఉదాహరణగా వివరిస్తూ జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో భాగంగా అత్యవసర సమయాల్లో వినియోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి అవగాహన కల్పించారు. బాలల సహాయవాణి 1098, పోలీసు అత్యవసర సేవల నంబర్ 112, మహిళల భద్రత కోసం 181, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను ప్రజలకు వివరించారు. బాలల భద్రత, విద్యాభివృద్ధి, నైతిక విలువల పెంపొందన మరియు నేరాల నివారణ లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# విషం పండిస్తున్నారు

## భారత్‌లో నిషేధిత పురుగుమందుల యథేచ్ఛ వాడకం

**ప్రజా సీమ : తిరుపతి.**



ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు నిషేధించిన ప్రమా దకరమైన పురుగుమందులు, రసాయనాలు మన దేశంలో మాత్రం ఎలాంటి నియంత్రణ లేకుండా యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. డీఎన్ఏను సైతం డ్యామేజ్ చేసే రసాయనాలు మన వ్యవసాయంలో భాగం కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**వార్తా కథనంలోని ముఖ్య సారాంశం ఇక్కడ పొందుపరచబడింది:**

ప్రమాదకర రసాయనాల స్వేచ్ఛా వాడకం: గతంలో వియత్నాం యుద్ధంలో వాడిన బయో ఆయుధం 'ఏజెంట్ ఆరెంజ్' లోని '2, 4-డి,హెర్బిసైడ్, ప్రపంచవ్యాప్తంగా 74 దేశాల్లో నిషేధించిన 'పారాక్వాట్', క్యాన్సర్ కారకమైన 'గ్లైఫోసేట్' ద్వారా నిర్ధారించబడినది వంటి రసాయనాలు మన మార్కెట్లో ఎటువంటి ఆంక్షలు లేకుండా అమ్ముడవుతున్నాయి. వీటి వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది, క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. ప్రాణాంతక డైమెథోయేట్ మనుషుల డీఎన్ఏను, జన్యు పదార్థాన్ని దెబ్బతీసే 'డైమెథోయేట్'ను 31 దేశాల్లో నిషేధించినా ఇక్కడ వాడుతున్నారు. ఇది పిచికారీ చేశాక గాలితో చర్య జరిపి 10 రెట్లు ఎక్కువ విషపూరితమైన 'ఓమెథోయేట్' గా మారుతుంది. ఇది మొక్క కణజాలంలోకి పూర్తిగా ఇంకిపోవడం వల్ల, కూరగాయలను నీటితో ఎంత కడిగినా ఈ విషం తొలగిపోదు. ఆర్థిక భారం వర్సెస్ ఆరోగ్యం: కొత్త తరం సురక్షిత మందులు ఖరీదైనవి కావడం వల్ల, సాగు ఖర్చు తగ్గించుకోవడానికి రైతులు డైమెథోయేట్ వంటి చవకైన మందుల వైపు మొగ్గు చూపుతున్నారు. సరైన అవగాహన లేకపోవడంతో టమాటా, వంకాయ, మిరప, క్యాబేజీ వంటి నిత్యవసర కూరగాయలపై వీటిని విపరీతంగా వాడుతున్నారు. అంతర్జాతీయంగా ఎగుమతుల తిరస్కరణ: వ్యవసాయ ఉత్పత్తులలో మోతాదుకు మించి పురుగుమందుల అవశేషాలు ఉంటున్నాయని యూరోపియన్ యూనియన్ దేశాలు గత రెండేళ్లలో వందలాది భారతీయ ఉత్పత్తులను తిరస్కరించాయి. ఇటీవల జపాన్ కూడా భారతీయ మామిడి కాయల దిగుమతిని ఆపేసింది. ఇది దేశ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, ప్రజలు విషపూరిత ఆహారాన్ని తినాల్సి వస్తోందని స్పష్టం చేస్తోంది. బలహీనమైన వ్యవస్థలు మరియు ప్రాణనష్టం: మన దేశంలో పురుగుమందుల నియంత్రణ వ్యవస్థలు చాలా బలహీనంగా ఉన్నాయి. రక్షణ కవచాలు, అవగాహన లేకపోవడం వల్ల 2017లో మహారాష్ట్రలోని యవత్మాల్‌లో రసాయనాలు




పిచికారీ చేస్తూ చాలామంది రైతులు, కూలీలు మరణించారు.

**ముగింపు:**

కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ప్రయోజనాల కంటే దేశ ప్రజల ఆరోగ్యమే ముఖ్యం. విదేశాల్లో బ్యాన్ చేసిన ఇలాంటి పాత మరియు ప్రమాదకర రసాయనాలను మన దేశంలో కూడా తక్షణమే నిషేధించి, రైతులకు సురక్షితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రజల సమస్యలే ప్రాధాన్యం

- గంటన్నరపాటు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' ప్రజలతో మంత్రి పార్థసారథి ప్రత్యక్ష సంభాషణ.
- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4.51 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి.
- ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను సహించబోం.
- నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి.

**విజయవాడ,జూన్24ప్రజా సీమ :**

రాష్ట్రంలోనే నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణం, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.విజయవాడ రూరల్ తాడిగడప 100 ఫీట్ రోడ్డులో ఉన్న సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గంలోని ప్రజలతో పలు కీలక అంశాలపై మంత్రి పార్థసారథి బుధవారం ఉదయం మాట్లాడారు. ప్రజల సమస్యలే ప్రాధాన్యం... గంటన్నరపాటు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' లో ప్రజలతో మంత్రి పార్థసారథి ప్రత్యక్ష సంభాషణ..నూజివీడు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దాదాపు రెండు గంటల పాటు వందలాది మంది ప్రజలతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రతి ఒక్కరి సమస్యను ఎంతో ఓర్పుగా ఆలకిస్తూ, వారికి తగిన భరోసా కల్పించారు.కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, మంచినీటి సమస్యలు, వ్యక్తిగత భూముల వివాదాలు, వయోవృద్ధుల పెన్షన్ల మంజూరు వంటి సమస్యలతోపాటు విద్యార్థులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వారి మొబైల్ నంబర్లు తీసుకుని వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విన్న మంత్రి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు నా వంతు కృషి చేస్తాను అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమం కొనసాగుతున్నంతసేపూ నిరంతరం ఫోన్ కాల్స్ వెల్లువెత్తాయి. వందలాది మందితో మాట్లాడిన తర్వాత కూడా కాల్స్ వస్తూనే ఉన్నప్పటికీ, మంత్రి ఏమాత్రం విసుగు చెందకుండా ప్రజలతో మాట్లాడి, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తూ, పరిష్కార ప్రక్రియను అక్కడికక్కడే ప్రారంభించారు. ప్రజలు కూడా నియోజకవర్గంలో మంత్రి పనితీరును ప్రశంసించడం అభినందనీయంగా చెప్పుకోవచ్చు.నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత కొంతకాలంగా నిలిచిపోయిన రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు (బైపాస్) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ పరిష్కార చర్యలు చేపడుతోందన్నారు. మామిడికాయల రక్షణ కోసం కవర్ల పంపిణీ, పంట బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించడం, నేరాలకు ప్రోత్సాహం ఇవ్వడం సమాజానికి హానికరమని అన్నారు. రాజకీయాలు యువతను అభివృద్ధి, సేవా దృక్పథం వైపు నడిపించాలని సూచించారు.సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రచార ఆర్భాటం కోసం నివాసయోగ్యం కాని ప్రాంతాలు, రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాలు, కొండలు, స్మశానాలు, చెరువుల పరిసరాల్లో కూడా ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల అనేక సమస్యలు ఏర్పడ్డాయని విమర్శించారు. పేదలకు కేటాయించే గృహ స్థలాలు వారి ఉపాధికి అనుకూలంగా, మౌలిక సదుపాయాలు కలిగిన ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం గతంలో కేటాయించిన లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 4.51 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల పీఎంఏవై (అర్బన్) ఇళ్లను పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదేవిధంగా ఖఓంజ-జ 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని, కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల దరఖాస్తుల్లో 8 నుంచి 9 లక్షల మంది అర్హులను గుర్తించామని, వారికి కూడా త్వరలో ఇళ్లను మంజూరు చేసే చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉందని, నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల విషయంలో అంగీకరించిన విధానాన్నే పారదర్శకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా చిన్నపాటి లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు

# పద్మసరోవరంలో దివ్యంగా శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

**జూన్ 25 నుండి 29 వరకు ఐదు రోజుల మహోత్సవ వైభవం**

**భక్తులను కరుణించనున్న శ్రీ పద్మావతి అమ్మవారు**

**భక్తి, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలతో తిరుచానూరు ఆధ్యాత్మిక శోభ**

**ప్రజా సీమ : తిరుచానూరు.**

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక తెప్పోత్సవాలు జూన్ 25 నుండి 29వ తేదీ వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు పద్మసరోవరంలో సుందరంగా అలంకరించిన తెప్పలపై విహరిస్తూ శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు.జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు జరిగే ఈ పవిత్ర తెప్పోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటే భక్తుల కష్టాలు తొలగి, దైవానుగ్రహంతో సుఖశాంతులు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.

**భక్తులను కాపాడే పద్మావతి అమ్మవారు**

పద్మసరోవరంలోని బంగారు పద్మం నుండి అవతరించిన శ్రీ పద్మావతి అమ్మవారు జగజ్జననిగా భక్తులను అన్ని కష్టాల నుండి కాపాడి, సుఖశాంతులు ప్రసాదిస్తారనే ఆధ్యాత్మిక సందేశాన్ని తెప్పోత్సవాలు తెలియజేస్తాయి. పద్మసరోవరంలో అమ్మవారి తెప్ప విహారం దర్శించుకోవడం భక్తులకు అపూర్వమైన దివ్యానుభూతిని కలిగిస్తుంది.

**ఉత్సవాల విశేషాలు**

జూన్ 25: రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి తెప్పోత్సవం 3 ప్రదక్షిణలు జూన్ 26: శ్రీ సుందరరాజస్వామివారి తెప్పోత్సవం 3 ప్రదక్షిణలు జూన్ 27 నుండి 29 వరకు: శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవం జూన్ 27 3 ప్రదక్షిణలు జూన్ 28 5 ప్రదక్షిణలు జూన్ 29 7 ప్రదక్షిణలు

**తిరుమంజనం**

ఉత్సవాల చివరి మూడు రోజులైన జూన్ 27, 28, 29 తేదీలలో పద్మసరోవరంలోని నీరాడ మండపంలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అమ్మవారికి తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు.

**గజవాహన, గరుడవాహన సేవలు**

జూన్ 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహన సేవ, జూన్ 29వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడవాహన సేవ వైభవోపేతంగా జరుగనున్నాయి. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజూ ఆలయ మాడవీధుల్లో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు**

తెప్పోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవలను, అలాగే జూన్ 26న నిర్వహించే లక్ష్మీపూజ కూడా టిటిడి రద్దు చేసింది.

**భక్తి సంగీతం సాంస్కృతిక వైభవం**

ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నారు.







**భక్తులకు టీటీడీ విజ్ఞప్తి**

శ్రీ పద్మావతి అమ్మవారి దివ్య కటాక్షం పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వార్షిక తెప్పోత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ కోరుతోంది.




# వైకాపా హయాంలోనే పోలవరం కట్టల మట్టి లూటీ విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆరోపణలు

**విజయవాడ,జూన్24ప్రజా సీమ**

వైకాపా హయాంలోనే పోలవరం కట్టల మట్టి లూటీ జరిగిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆరోపించారు. అప్పటి అక్రమాలకు సంబంధించిన ఫొటోలను చూపిస్తూ.. కట్టు కథనాలతో సాక్షిపత్రిక అడ్డంగా దొరికిపోయిందని విమర్శించారు. పోలవరం కుడికాలువ కింద 2కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని దోచేశారని, దీనిపై 2022లోనే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కేసు కూడా నమోదైందని అన్నారు. కానీ, ఇప్పుడేదో జరిగిపోయిందని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫేక్ నాయకులు, ఫేక్ పార్టీ చేసే ఫేక్ ప్రచారంతో అడ్డంగా దొరికిపోయారన్నారు. ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలను చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం కుడి కాలువ కింద 2 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి దోచేశారనటానికి తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్న కేశినేని చిన్ని.. దమ్ముంటే సీబీఐ, ఈడీ విచారణకు వైకాపా నేతలు సిద్ధపడాలని సవాల్ చేశారు.

# శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో ఈత

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచు కుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.




# వారణాసి షూటింగ్‌కు మహేశ్‌బాబు బ్రేక్

## మళ్లీ జూలై1 నుంచి పాల్గొంటారని సమాచారం

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనుంది. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.






# 'గాసిప్' సినిమా చూడాల్సిందే

మనం సరదాగా మాట్లాడే మాటలు ఇతరుల జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలియాలంటే మా 'గాసిప్' సినిమా చూడాల్సిందే' అంటున్నారు దర్శకుడు వైభవ్ కౌండిన్య. ఆయన తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ సింగ్ ప్రధాన పాత్ర పోషించగా.. యతి రేమెళ్ల నిర్మించారు. రవివర్మ, మహేశ్ యడ్లపల్లి, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సాయికిరణ్ అడివి ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ.. 'మాటకు చాలా శక్తి ఉంది. ఒక మాట మనిషిని నిలబెట్టగలదు. అదే మాట అతడిని కూల్చగలదు. అందుకే ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యత ఉండాలని సందేశాన్నిచ్చే చిత్రమిది. నా జీవితంలో.. నా మిత్రుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు దీంట్లో ఉన్నాయి. ఇదొక మంచి భావోద్వేగభరిత ప్రయాణం. కచ్చితంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది' అన్నారు. 'ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఒక చిన్న గాసిప్ ఓ వ్యక్తి జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుందో చూపించే కథ. దీన్ని థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నా' అన్నారు నటి రాశీ సింగ్.

# చరణ్‌పై మోడీ ప్రశంసలతో పులకించా

## ఎక్స్ వేదికగా చిరంజీవి ఆనందోత్సాహం



మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడు రామ్ చరణ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల 'పెద్ది' సినిమాతో సూపర్ హిట్‌ను అందుకుని టాప్ ట్రెండింగ్‌లో ఉన్న రామ్ చరణ్ రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సుమతీ శతక పద్యంతో తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ'. అని రాస్తూ కొడుకు పుట్టగానే తండ్రికి నిజమైన సంతోషం కలగదని, సమాజంలో ఆ కొడుకు గొప్పతనాన్ని చూసి జనాలు మెచ్చుకున్నప్పుడే ఆ తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంలో రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చిరంజీవి తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉందన్నారు. తన కృషి, అంకితభావం, నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపును కూడా సంపాదించుకోవడం నిజంగా సంతోషకరమని పేర్కొన్నారు. ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చిరంజీవి ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# బోనీకపూర్ ఇంట్లో పెళ్లి సందడి

బాలీవుడ్‌లో మరో స్టార్ వెడ్డింగ్‌కు రంగం సిద్ధమైంది. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన పెద్ద కుమార్తె అన్షులా కపూర్ వివాహ వేడుకలు ముంబైలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్ రోహన్ థక్కర్‌తో అన్షులా త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనుండగా, ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సందడిగా సాగుతున్నాయి.గత ఏడాది న్యూయార్క్‌లో సన్నిహితుల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్న అన్షులా-రోహన్ జంట ఇప్పుడు జూలై 6న పెళ్లి పీటలెక్కబోతోంది. దీంతో కపూర్ కుటుంబంలో ఇప్పటికే పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకల తొలి కార్యక్రమంగా ముంబైలో సంప్రదాయబద్ధంగా 'మాతా కీ చౌకీ' పూజను నిర్వహించారు. వరుడు రోహన్ థక్కర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను అన్షులా సోషల్ మీడియాలో పంచుకుంటూ, 'ప్రేమ, కుటుంబం, దేవుని ఆశీస్సులతో మా కొత్త ప్రయాణం ప్రారంభమవుతోంది' అంటూ భావోద్వేగ పోస్ట్ చేసింది.అన్షులా పెళ్లి వేడుకల్లో అన్నయ్య అర్జున్ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma